మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 269 | గురువారం | 16 - 04 - 2026 | పేజీలు: 8 | వెల: 4

## రూ. 1 కోటి 10 లక్షల మొబైల్ ఫోన్ల రికవరి



3లో..



- ☐ భారతీయ రైల్వేల అద్భుత ప్రస్థానం
- ☐ 1853లో మొట్టమొదటి రైలు ప్రయాణం చారిత్రక మైలురాళ్లు
- ☐ ఆధునిక సాంకేతికతతో మారుతున్న రైల్వే ముఖచిత్రం
- ☐ 100 శాతం విద్యుదీకరణ బుల్లెట్ రైలు దిశగా అడుగులు

## ఆవిరి ఇంజన్ల నుంచి..
# వందే భారత్ వరకు

మన గళం డెస్క్ :భారతీయ రైల్వే చరిత్ర 1853 ఏప్రిల్ 16న ముంబై నుండి థానే వరకు నడిచిన మొట్టమొదటి రైలుతో ప్రారంభమైంది. అప్పట్లో సాహిబ్, సింధ్, సుల్తాన్ అనే మూడు ఆవిరి ఇంజన్లతో కేవలం 34 కిలోమీటర్ల మేర సాగిన ఈ ప్రయాణం నేడు 70,000 కిలోమీటర్లకు పైగా విస్తరించిన ప్రపంచంలోనే అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటిగా నిలిచింది. 1925లో దేశంలో తొలిసారిగా విద్యుత్ రైలు ప్రవేశపెట్టడం, 1951లో రైల్వేల జాతీయీకరణ వంటివి కీలక మలుపులు. శతాబ్ద కాలం పాటు దేశవాళీ రవాణాకు వెన్నెముకగా నిలిచిన ఆవిరి ఇంజన్ల స్థానంలో 1960ల నుండి డీజిల్ విద్యుత్ ఇంజన్లు ప్రాచుర్యంలోకి వచ్చాయి, తద్వారా ప్రయాణ వేగం సామర్థ్యం గణనీయంగా పెరిగాయి. గడిచిన పది సంవత్సరాల్లో భారతీయ రైల్వే సాంకేతిక పరంగా సరికొత్త పుంతలు తొక్కింది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా తయారైన 'వందే భారత్' ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశీయ రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయి. గంటకు 160 నుండి 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు ప్రయాణికులకు విమాన తరహా అనుభూతిని అందిస్తున్నాయి. తాజాగా 2026 ప్రారంభంలో వందే భారత్ స్లీపర్ కోచ్‌లు కూడా పట్టాలెక్కడం విశేషం.

2 లో..



## టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సంజీవ్ కుమార్ నియామకం

మన గళం,కర్నూలు సిటి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సంజీవ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం అధికారికంగా జాబితా విడుదల చేసింది.తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు,

2 లో..



## నేతలకు ధన్యవాదాలు



మన గళం,కర్నూలు సిటి : తెలుగుదేశం పార్టీ జాతీయ, మరియు రాష్ట్ర కమిటీలను ప్రకటించడం జరిగినది ఇందులో

2 లో..

## తెదేపా నూతన కమిటీ నియామకాల్లో ఉమ్మడి జిల్లాలకు ప్రాధాన్యం

### - పార్టీ నేతలు,కార్యకర్తల్లో హర్షం





మన గళం,కర్నూలు సిటి : తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుధవారం తాజాగా పార్టీ కమిటీలను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆ నియామకాల్లో కర్నూలు,నంద్యాల ఉమ్మడి జిల్లాలకు తగిన ప్రాధాన్యం లభించింది. పార్టీ నేతల పనితీరును బట్టి సీఎం చంద్రబాబు కమిటీల్లో నేతలకు స్థానం కల్పించారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడిగా మంత్రి బి.సి.జనార్ధన రెడ్డిని, జాతీయ ప్రధాన కార్యదర్శిగానంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని,స్టేట్ వైస్ ప్రెసిడెంట్లుగా డాక్టర్ సంజీవ్ కుమార్,ఆకేపోగు ప్రభాకర్లను, జోనల్ కో ఆర్డినేటర్గా ఎమ్మెల్సీ బి.టి.నాయుడును.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి.జయనాగేశ్వర రెడ్డిని,స్టేట్ ఆర్గనైజింగ్

2 లో..


# తిరుపతిలో క్రీడా విప్లవం

- ☐ ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన లోకేష్ ☐ రూ.10.10 కోట్లతో అంతర్జాతీయ స్థాయి వసతుల కల్పన
- ☐ తిరుపతి, గూడూరులో క్రీడా వికాస కేంద్రాలకు శ్రీకారం ☐ కరణం మల్లీశ్వరి వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ

మన గళం, తిరుపతి : ఆధ్యాత్మిక నగరం తిరుపతిని క్రీడల హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం భారీ ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకువచ్చింది. తిరుపతి పట్టణం గొల్లవానిగుంటలో సుమారు రూ.10.10 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక 'ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్' మరియు వివిధ క్రీడా అకాడమీలను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ కాంప్లెక్స్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా లోకేష్ పలు కీలక క్రీడా విభాగాలను ప్రారంభించారు. ముఖ్యంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ మరియు ఆర్చరీ అకాడమీలను ఆయన ప్రారంభించి, క్రీడాకారులతో ముచ్చటించారు. వీటితో పాటు యువత ఎంతగానో ఎదురుచూస్తున్న ఎన్టీఆర్ క్రికెట్ స్టేడియం మరియు క్రికెట్ పెవిలియన్‌ను కూడా ఆయన జాతికి అంకితం చేశారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల శిక్షణ సౌకర్యాలు ఒకే చోట లభించేలా ఈ కేంద్రాన్ని రూపొందించడం విశేషం. తిరుపతిలోని శ్రీ

2 లో..



## టీడీపీ జోనల్ కోఆర్డినేటర్‌గా బీటీ.నాయుడు నియామకం

మన గళం,కర్నూలు సిటి : తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్‌గా ఎమ్మెల్సీ బీటీ.నాయుడు నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం జాబితా జారీ చేసింది. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను

2 లో..



## సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



2 లో..

## తెదేపా తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

మన గళం,కర్నూలు సిటి : తెలుగుదేశం పార్టీకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,

2 లో..





# తిరుపతిలో క్రీడా విప్లవం



శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రూ.5.35 కోట్ల వ్యయంతో నిర్మించిన కరణం మల్లీశ్వరి వెయిట్ లిఫ్టింగ్ అకాడమీని మంత్రి ప్రారంభించారు. ఒలింపిక్ విజేత కరణం మల్లీశ్వరి పేరు మీద ఈ అకాడమీని ఏర్పాటు చేయడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో మన రాష్ట్రం నుండి మరిన్ని ఒలింపిక్ పతకాలు సాధించే వెయిట్ లిఫ్టర్లు తయారవుతారని ఆకాంక్షించారు. ఈ అకాడమీలో అంతర్జాతీయ స్థాయి పరికరాలు మరియు శిక్షకులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా క్రీడల అభివృద్ధికి లోకేష్ పునాది వేశారు. గూడూరు నియోజకవర్గం కోటలో రూ.2.31 కోట్లతో, సూళ్లూరుపేటలో రూ.2.70 కోట్లతో నిర్మించనున్న ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే రేణిగుంట ఏపీఎస్టీఆర్ఈఐఎస్ స్కూల్ ఆవరణలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించే క్రీడా వికాస కేంద్రం నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ నియోజకవర్గాల్లో క్రీడా మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామీణ యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, యువతలో క్రమశిక్షణ మరియు పట్టుదలను పెంచుతాయని మంత్రి లోకేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ క్రీడా వికాస కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. క్రీడాకారులకు ఉపాధి అవకాశాల్లో వెయిటేజీ ఇవ్వడంతో పాటు, వారికి అవసరమైన ఆర్థిక ప్రోత్సాహకాలను కూడా అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ అధికారులు మరియు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆవిరి ఇంజన్ల నుంచి వందే భారత్ వరకు

దీనితో పాటు అమృత్ భారత్ రైళ్ల ద్వారా సామాన్య ప్రయాణికులకు కూడా ఆధునిక వసతులు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరిణామాలు భారతీయ రైల్వేను అంతర్జాతీయ ప్రమాణాలకు చేరువ చేశాయి. పర్యావరణ హితమైన రవాణా దిశగా భారత ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ 100% విద్యుదీకరణ' ప్రాజెక్టు 2026 నాటికి తన లక్ష్యాన్ని దాదాపు చేరుకుంది. ప్రస్తుత నివేదికల ప్రకారం, దేశంలోని ప్రధాన బ్రాడ్ గేజ్ మార్గాల్లో సుమారు 99.4 శాతం విద్యుదీకరణ పూర్తయింది. ఇది డీజిల్ వినియోగాన్ని తగ్గించడమే కాకుండా, రైల్వే నిర్వహణ ఖర్చులను భారీగా ఆదా చేస్తోంది. 2030 నాటికి 'నెట్ జీరో కార్బన్ ఎమిటర్'గా ఎదగాలన్న లక్ష్యంతో సౌర పవన విద్యుత్ వినియోగాన్ని కూడా రైల్వే శాఖ పెంచింది. ఈ గ్రీన్ రైల్వే చొరవ వల్ల దేశ ఇంధన భద్రత మరింత బలపడనుంది.

భారతీయ రైల్వేలో మరో భారీ మార్పు ఏమిటంటే 'కవచ్' అనే స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ. రైళ్ల మధ్య ఢీకొనే ప్రమాదాలను నివారించడానికి అభివృద్ధి చేసిన ఈ సాంకేతికతను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నారు. దీనితో పాటు కృత్రిమ మేధస్సు సహాయంతో రైల్వే నిర్వహణ, ట్రాక్ ల పరీక్ష మరియు ప్రయాణికుల సేవలలో పారదర్శకతను పెంచుతున్నారు. 2026లో రైల్వే శాఖ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' పేరుతో 52 వారాల్లో 52 సంస్కరణలను అమలు చేస్తోంది. దీని ద్వారా డిజిటల్ రిజర్వేషన్లు, టికెట్ బుకింగ్‌లో మార్పులు స్టేషన్ల ఆధునీకరణ వంటి అంశాల్లో సామాన్యులకు మరిన్ని వెసులుబాట్లు లభిస్తున్నాయి. 173 ఏళ్ల క్రితం ఆవిరి ఇంజన్ల 'ఛుక్ ఛుక్' శబ్దంతో మొదలైన ప్రస్థానం ఇప్పుడు ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టు వరకు చేరుకుంది. అత్యాధునిక సాంకేతికత, వంద శాతం విద్యుదీకరణ, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా భారతీయ రైల్వే గమనం సాగుతోంది. ఒకప్పుడు కేవలం రవాణా సాధనంగా ఉన్న రైలు, నేడు దేశ ప్రగతికి ప్రతిరూపంగా మారింది. డిజిటల్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా రైల్వే సేవలు సామాన్యుడికి మరింత చేరువవుతున్నాయి. భవిష్యత్తులో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు మరియు అత్యాధునిక రైళ్లతో భారతీయ రైల్వే ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవబోతోంది. ఈ చారిత్రక ప్రస్థానం ప్రతి భారతీయుడికి గర్వకారణం.

# కూటమి ప్రభుత్వంపై జగన్ ఘాటు విమర్శలు

జగన్ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని గుర్తుచేశారు. రూ.26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తయ్యాయని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు. 2024 మార్చి 12న జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని జగన్ గుర్తుచేశారు. అయితే ఇప్పటికీ మత్స్యకారులకు హార్బర్‌ను ఎందుకు అప్పగించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాంతం నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇదే సమయంలో నారా లోకేశ్ పర్యటన తర్వాత సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిన ఘటనపై జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ ఘటనకు కారణమని, అందుకే ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని పేర్కొన్నారు. బోట్లు ఎత్తుకెళ్లిన వారికీ ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో మూడు సంవత్సరాల్లో పరిస్థితులు మారుతాయని, తిరిగి తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సంజీవ్ కుమార్ నియామకం

ముఖ్యమంత్రివర్యులు  నారా చంద్రబాబు నాయుడు,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ "పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన చెప్పారు.

## టీడీపీ జోనల్ కోఆర్డినేటర్‌గా బీటీ.నాయుడు నియామకం

అప్పగించినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రివర్యులు  నారా చంద్రబాబు నాయుడు , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్  నారా లోకేష్ ,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లకు నేత బి.టి.నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బీటీ.నాయుడు మాట్లాడుతూ, "పార్టీ అధిష్టానం తనపై  ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా  బాధ్యతలను నిర్వర్తిస్తానని ఆయన చెప్పారు. పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్న బీటీ.నాయుడు కి జోనల్ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించడంపై పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## నేతలకు ధన్యవాదాలు



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ కోడుమూరు నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ ఆకెపోగు ప్రభాకర్ ని  తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు,తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తనకు పదవి రావడంలో సహకరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మంత్రివర్యులు  టీజీ భరత్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గుడిసే ఆది కృష్ణమ్మ,  శాసనమండలి సభ్యులకు, శాసనసభ్యులకు, పార్లమెంటు సభ్యులకు, నియోజక వర్గం ఇంఛార్జ్ లకు ఈ సందర్భంగా నేత ఆకెపోగు ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

మన గళం,కర్నూలు : తెలుగుదేశం పార్టీ బుధవారం అధికారికంగా ప్రకటించిన పార్టీ పదవుల్లో తనకు  తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవ చేసే అవకాశాన్ని  కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాననీ,  ఈ బాధ్యతను నాపై నమ్మకంతో అప్పగించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,  అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. టీడీపీ బలోపేతం కోసం, ప్రజల సేవ కోసం పూర్తి నిబద్ధతతో, కృషితో ముందుకు సాగుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## తెదేపా నూతన కమిటీ నియామకాల్లో ఉమ్మడి జిల్లాలకు ప్రాధాన్యం

సెక్రెటరిగా మాంద్రశివానందరెడ్డిని,తుగ్గలి నాగేంద్ర,పి.తిక్కారెడ్డిని,మాన్వి దేవేంద్రప్ప,స్టేట్ సెక్రెటరిలుగా ధరూర్ జేమ్స్ ను, మాజీ కార్పోరేటర్ క్రైపా పద్మలతా రెడ్డి,వలసల రామక్రిష్ణ,దేవెళ్ల వెంకటరాముడులను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ నియామకాల పట్ల పార్టీ నేతలు,కార్యకర్తల్లో ఎనలేని హర్షం వ్యక్తమైంది.

## తెదేపా తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్  డాక్టర్ బైరెడ్డి శబరిని టీడీపీ ప్రకటించడం, పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణకు ముందు ఒక పెద్ద సందేశం ఇచ్చినట్లయింది. తెలుగుదేశం పార్టీలో భారీ మార్పులో భాగంగా, టీడీపీ తన తొలి మహిళా జాతీయ  ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బైరెడ్డి శబరిని అధికారికంగా ప్రకటించారు. లి మంత్రి నారా లోకేష్ టీమ్ లోకి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గా రాష్ట్ర మంత్రి, నారా లోకేష్ ను ప్రకటించి, నారా లోకేష్ టీం లోకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శి గా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నియమించడం ప్రత్యేకం. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శిగా నియమిస్తూ టీడీపీ అధిష్టానం  బుధవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి కీలక పదవి వరించడంతో  నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో డాక్టర్ బైరెడ్డి శబరి అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ఇరాన్ యుద్ధంపై అమెరికా ప్రజల్లో అసంతృప్తి



మన గళం, వాషింగ్టన్ : ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధానికి సంబంధించి అమెరికా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్సాస్-రాయిటర్స్ సంయుక్తంగా నిర్వహించిన తాజా సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న యుద్ధంపై ప్రజల్లో అనేక సందేహాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఇరాన్‌పై దాడులను అమెరికా ప్రజలే వ్యతిరేకించడం గమనార్హం. ఈ సర్వే ప్రకారం, అమెరికా చర్యలను 54 శాతం మంది ప్రజలు వ్యతిరేకిస్తున్నట్లు తేలింది. యుద్ధం అనవసరమని, దీని ప్రభావం అమెరికా ఆర్థిక వ్యవస్థపై పడుతుందని చాలా మంది అభిప్రాయపడ్డారు. కేవలం 24 శాతం మంది మాత్రమే ఇరాన్‌పై దాడిని సమర్థించారు. మరో 22 శాతం మంది ఈ అంశంపై స్పందించడానికి ఇష్టపడలేదు. ఈ ఫలితాలు యుద్ధంపై అమెరికా ప్రజల్లో విభిన్న అభిప్రాయాలు ఉన్నాయని సూచిస్తున్నాయి.

రాజకీయ పార్టీల పరంగా చూస్తే, డెమోక్రాట్లు, ఇండిపెండెంట్లు, రిపబ్లికన్ల మధ్య అభిప్రాయాల్లో తేడాలు కనిపిస్తున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది డెమోక్రాట్లు, 56 శాతం మంది ఇండిపెండెంట్లు యుద్ధానికి వ్యతిరేకంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక రిపబ్లికన్ పార్టీలో కూడా పూర్తిగా ఏకాభిప్రాయం లేదని తేలింది. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు చెందిన రిపబ్లికన్ వర్గంలో 54 శాతం మంది యుద్ధానికి మద్దతు తెలుపుతుండగా, మిగిలిన వారు వ్యతిరేకంగా ఉన్నారు. ఈ సర్వే ఫలితాలు అమెరికా రాజకీయ వర్గాల్లోనే కాకుండా ప్రజల్లో కూడా యుద్ధంపై విభిన్న దృక్పథాలు ఉన్నాయని స్పష్టం చేస్తున్నాయి.

# జిల్లా అధికారులతో సమీక్ష



మన గళం,కర్నూలు లీగల్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి అధ్యక్షతన– అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ , హిట్ అండ్ రన్ కేసులపై బుధవారం డిస్టిక్ లెవెల్ అధికారులైన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్లు,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులు, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ జైలు సూపరింటెండెంట్, డిస్టిక్ జైళ్ల అధికారి ,తదితరులతో హైబ్రిడ్ మోడ్లో మానిటరింగ్ మీటింగ్ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ లో జైళ్లలో విచారణ కోసం ఎదురుచూస్తున్న ఖైదీల కేసులను సమీక్షించారు. ఎక్కువకాలం జైల్లో ఉన్న చిన్న నేరాలు చేసిన లేదా పేదరికంతో బెయిల్ పొందలేని నిందితులను విడుదల చేయడానికి, మహిళలు, ఆరోగ్యంతో ఉన్న నిందితుల కేసులపై సమీక్ష నిర్వహించారు . అనంతరం కర్నూలు , నంద్యాల జిల్లాల్లోని హిట్ అండ్ రన్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసుల వేగవంతమైన ప్రక్రియకు సంబంధించి జిల్లాస్థాయి కమిటీలతో సమన్వయం చేసుకొని హిట్ అండ్ రన్ కేసుల క్లెయిముల వేగవంతమైన ప్రక్రియ కోసం,జనరల్ ఇన్సూరెన్సుకు క్లెయిములను సమర్పించడం కోసం రెవిన్యూ, పోలీస్, బీమా కంపెనీలతో సమన్వయం చేసుకోవాలని అధికారులు చర్చించారు. అలాగే హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు లేదా వారిపై ఆధారపడిన వారికి అర్హత ప్రకారం పరిహారం చెల్లింపు జరిగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు మరియు ఎస్పీలు, డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్స్, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్స్, డిటి ఆర్ బి అధికారులు, డి ఎం అండ్ హెచ్ ఓ అధికారులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ శివ రామ చంద్ర రావు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మీసాల సుమలత

**– కాంగ్రెస్ పార్టీ కడువ కప్పి పార్టీలోకి చేర్చుకున్న జిల్లా అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు**




మన గళం,కర్నూలు పాతబస్తీ : స్వచ్ఛంద సేవకురాలు, రోజా మహిళ ఐక్య సంఘం అధ్యక్షురాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా కర్నూలు నగర అధ్యక్షురాలు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నగర అధ్యక్షురాలుగా చేసిన మీసాల సుమలత బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బజారన్న తో పాటు మరికొందరి నాయకులు పాల్గొన్నారు.

# రూ. 1 కోటి 10 లక్షల మొబైల్ ఫోన్ల రికవరి



మన గళం,కర్నూలు నేరవిభాగం : బుధవారం కర్నూలు సైబర్ ల్యాబ్,కర్నూలు పోలీసులు రికవరీ చేసిన 529 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్ల ను బాధిత ప్రజలకు అందజేశారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. కర్నూలు జిల్లా పోలీసులు , సైబర్ ల్యాబ్ పోలీసులు 4 వ విడతలో 529 ( విలువ రూ. 1 కోటి 10 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. ప్రజలు బస్సులు, రైళ్ళలలో ప్రయాణాలు చేసేటప్పుడు , రైల్వేస్టేషన్లు, జాతరలు, ఉత్సవాలలో ఇలా పలు చోట్ల మొబైల్స్ ను పొగోట్టుకుంటు న్నారన్నారు. వాళ్ళ జేబులో నుండి పడిపోయి ఉండవచ్చు లేదా ఎవరైనా తెలియని వ్యక్తులు దొంగలించి ఉండొచ్చన్నారు.తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, మహరాష్ట్ర, తెలంగాణ మరియు పలు జిల్లాల నుండి రికవరీ చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీగా తాను వచ్చినప్పటి ఇప్పటి వరకు నుండి నాలుగు విడతలలో మొత్తం 2,402 మొబైల్స్ ( రూ. 4 కోట్ల 8 లక్షలు విలువ గల ఫోన్లు) అందజేయడం జరిగిందన్నారు. ( మొదటి విడతలో 600 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు.రెండవ విడతలో 604 మొబైల్స్ రూ. 1 కోటి 30 లక్షలు. మూడవ విడతలో 669 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు.నాల్గవ విడతలో 529 మొబైల్స్ రూ. 1 కోటి 10 లక్షలు.) రికవరి చేశామన్నారు. ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు వెళ్ళి పొగోట్టుకున్న మొబైల్ ఐఎంఈ వివరాలు తెలియజేస్తే సెల్ పోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. ఈ పోలీసు సేవ కు ఏలాంటి రుసుము చెల్లించకుండా ఉచితం అని , మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదన్నారు. మొబైల్స్ రికవరీ చేసిన కర్నూలు పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు. ప్రతి రోజూ ప్రతి పనిలో మొబైల్ ఉపయోగం ఉంటుందన్నారు. ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు పర్సనల్ వివరాలు, ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటాచ్ మెంట్స్, సెంటిమెంట్స్, ఇలా చాలా మిస్ అవుతూ ఉంటారన్నారు. మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ గారు అభినందించి , ప్రశంసా పత్రాలు అందజేశారు.

# వీరశైవులను రాజకీయంగా గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం

**– ఎంపీ బస్తిపాటి నాగరాజు**




మన గళం,కర్నూలు రాజవిహార్ : వీరశైవుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు ...నగరంలోని శ్రీరామ థియేటర్ లో నిర్వహించిన వీర శైవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీ.జీ భరత్ గుప్త తో కలిసి ఆయన పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వీరశైవ లింగాయత్ లను రాజకీయంగా గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.. వీరశైవ సామాజిక వర్గానికి చెందిన వీరభద్ర గౌడ్ కి ఆలూరు నుంచి రెండు సార్లు ఎం.ఎల్.ఏ టికెట్ కేటాయించిన ఘనత టీడీపీ కే దక్కుతుందన్నారు... ఇక వీర శైవులను ఓ.బీ.సీ జాబితాలో చేర్చే విషయం పై పార్లమెంటులో చర్చిస్తానన్న ఎంపీ.. ఇక అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని కోరారు... అంతకుముందు బంగారుపేట సర్కిల్ వద్ద నూతనంగా ఆవిష్కరించిన బసవేశ్వరుడి విగ్రహానికి ఎంపీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించండి

**– మెరుగైన సేవలు అందించి, ప్రజల నుండి సానుకూల స్పందన శాతాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టండి**
**– ప్రభుత్వ వక్ఫ్, ఎండోమెంట్ భూముల సంరక్షణపై కట్టుదిట్టమైన చర్యలు**
**– జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో పీజీఆర్ఎస్, రెవెన్యూ జనరేషన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను చూడాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీ పై వెంటనే స్పందించి నాణ్యత కలిగిన పరిష్కారం చూపించి ప్రజలలో విశ్వాసాన్ని పెంచాలన్నారు.రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలు అందించి ప్రజల నుండి సానుకూల స్పందన శాతాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా సాధించిన ఆదాయ వృద్ధిని అభినందిస్తూ, 104 శాతం ఆదాయం సాధించడం ప్రశంసనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే కోడుమూరు, కల్లూరు, కర్నూలు మండలాల్లో ఆదాయం తక్కువగా ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి ఆదాయం పెంపు దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులకు సూచించారు.అదే విధంగా వక్ఫ్ బోర్డు భూములు, ఎండోమెంట్ భూములు, ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. భూముల ఆక్రమణలను నిరోధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులందరిలో (సబ్ రిజిస్ట్రార్) కర్నూలు పనితీరు బాగోలేదని, క ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం లేదని, లాగిన్ లో వచ్చిన అర్జీలను క్రమం తప్పకుండా చూడడం లేదన్నారు. ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఉండటం చాలా ముఖ్యమని, ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకూడదని కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను హెచ్చరించారు.

# పట్టాధార్ పాస్‌బుక్‌ల పంపిణీ మార్చి 2027 నాటికి పూర్తి చేయాలి

**– వర్షపు నీటిని నిలువ చేసే చర్యలు తీసుకోవాలి – అన్ని చెరువు లు నీటితో నింపాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి**



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ నుండి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు.బుధవారం సాయంకాలం చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అధికారులతో మాట్లాడుతూ...22ఏ రికార్డు లు సరి చేయాలని , రెవెన్యూ రికార్డు ల డిజిటలైజషన్ లు త్వరగా చేయాలని , రీసర్వే పనులు అన్ని పూర్తి చేసుకుని మార్చి 2027 నాటికి అన్ని పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణి పూర్తి చేయాలని , గత కొన్ని నెలల నుండి పెండింగ్‌లో ఉన్న అన్ని మ్యుటేషన్‌లు మరియు సబ్-డివిజన్‌లను జూన్ 2026 నాటికి పూర్తి చేయాలి అని,పట్టా దార్ పాసుబుక్ ల పంపిణీ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి గారు రీ సర్వేను సమీక్షిస్తారు. ఎలాంటి తప్పులు లేని పాస్‌బుక్‌లు జారీ చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు కావున ఎలాంటి తప్పులు ఉండరాదని పాస్‌బుక్‌ల విషయంలో ఏమాత్రం పొరపాట్లు జరిగినా, సంబంధిత అధికారులందరిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి అని కలెక్టర్ తెలిపారు .వర్షపు నీటిని నిలువ చేసుకునే అన్ని చర్యలు , చెరువుల లో ఉన్న పూడికలు , పంటకాలువల పూడికలు తీసే చర్యలు చేపట్టాలని అన్ని చెరువులు నీటితో నింపే చర్యలు తీసుకోవాలి అని వీటి ద్వారా భూగర్భ జలాలు పెరిగే చర్యలు చేపట్టాలని అని కలెక్టర్ ఆదేశించారు. ట్యాంక్ వైస్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి ఒక ట్యాంక్ నుంచి ఇంకో ట్యాంక్ కు నీరు చేరే లాగా అనుసంధానం చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో గ్రామసభలు పెట్టి మాస్టర్ ట్రైనర్స్ ని గుర్తించాలి అన్నారు. గుర్తించిన వారిని అన్నమయ్య జిల్లాకు పంపించి అక్కడ వారికి ట్రైనింగ్ ఇప్పించి కర్నూలు జిల్లా లో ఆవిధంగా పనులు జరిగే లాగా చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశించారు. ఒక గ్రామపంచాయతీలో ఎన్ని ట్యాంకులు ఉన్నాయి? ఆ ట్యాంకులకు సంబంధించి జరుగవలసిన మరమ్మత్తు పనులు గుర్తించి వాటిలో ఎన్ని అప్రూవ్ చేశారో ఆ ట్యాంకులకు ఇప్పుడు ఎస్టిమేట్ జెనరేట్ చేయాలి ఆదేశించారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఇన్చార్జ్ డిఆర్ఓ చిరంజీవి , జిల్లా పరిషత్ సీఈవో రమణారెడ్డి , డ్వామా పిడి నరసింహారెడ్డి , పంచాయతీ రాజ్ ఎస్ఈ ప్రభాకర్ రెడ్డి , డిజాస్టర్ మేనేజ్మెంట్ పి ఓ సురేష్ కుమార్ , పశుసంవర్ధక శాఖ జెడి హేమంత్ కుమార్ , ఎస్ డి సి నాగప్రసూన , డిపిఓ భాస్కర్ , గ్రౌండ్ వాటర్ డి. డి. సునీల్ కుమార్,తహసీల్దార్ లు వెంకటేశ్వర్లు , ప్రకాష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మరో 4 అన్న క్యాంటీన్ల ప్రారంభం ప్రజలకు రూ.5కే నాణ్యమైన భోజనం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.
- పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం పాణ్యం నియోజకవర్గంలో మూడో అన్న క్యాంటీన్ ప్రారంభం
- పాణ్యం ఎమ్మెల్యే గౌరి చరితా రెడ్డి





మన గళం,కల్లూరు : జిల్లాలో మరో 4 అన్న క్యాంటీన్ల ను ప్రారంభించడం జరిగిందని, ప్రజలకు రూ.5కే నాణ్యమైన భోజనం అందించడం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండల పరిధిలోని నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలో ప్రజా ఆరోగ్య, పురపాలక సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో రూ. 61.00 లక్షలతో నిర్మించిన నూతన అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, స్థానిక ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కలసి అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజలకు భోజనం వడ్డించి, అన్న క్యాంటీన్ లో భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో పేద ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన అన్న క్యాంటీన్ లు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. ఈ రోజు జిల్లాలో మరో 4 అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో 11 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయన్నారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రజలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఒక్కో భోజనానికి సుమారు రూ.34 లు, టిఫిన్‌కు రూ.22 లు ఖర్చు అవుతుండగా, ప్రభుత్వం ఈ ఖర్చును భరిస్తూ ప్రజలకు కేవలం రూ.5కే అందిస్తున్నదని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే పనిచేస్తున్న అన్న క్యాంటీన్లను స్వయంగా సందర్శించి, భోజన నాణ్యత, సేవలపై ప్రజల అభిప్రాయాలను సేకరించినట్లు కలెక్టర్ తెలిపారు. అందరూ సేవలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. ప్రస్తుత కాలంలో రూ.5కు టీ కూడా దొరకని పరిస్థితుల్లో అన్న క్యాంటీన్ల ద్వారా అన్నం, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి వంటి ఐదు రకాల వంటకాలను అందించడం బాగుందని ప్రజలు స్పందిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణలో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పరంగా కర్నూలు జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అన్న క్యాంటీన్‌లో రోజుకు ఉదయం టిఫిన్‌కు 300 నుండి 400 మంది, మధ్యాహ్నం భోజనానికి 400 నుండి 500 మంది, రాత్రి భోజనానికి సుమారు 500 మంది వరకు ప్రజలు భోజనం చేస్తున్నారని వివరించారు. ఈ రోజు ప్రారంభించిన కొత్త 4 అన్న క్యాంటీన్ల ద్వారా మరింత మందికి ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం పాణ్యం నియోజకవర్గంలో మూడో అన్న క్యాంటీన్ ప్రారంభం

**-పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి**

పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తోందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి తెలిపారు. పాణ్యం నియోజకవర్గంలో ఇప్పటికే రెండు అన్న క్యాంటీన్లు పనిచేస్తుండగా, తాజాగా ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్‌తో మొత్తం మూడు క్యాంటీన్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజునే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు తొలి సంతకం.చేశారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం కాలంలో అన్న క్యాంటీన్లు మూసివేయబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణతో పాటు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. 2024 ఆగస్టు 15న తొలి దశలో 100 అన్న క్యాంటీన్లు, సెప్టెంబర్ 19న మరో 75 క్యాంటీన్లు ప్రారంభించగా, అనంతరం దశలవారీగా మొత్తం 204 క్యాంటీన్లు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాజాగా ప్రారంభించిన 62 క్యాంటీన్లతో కలిపి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 266 అన్న క్యాంటీన్లు ప్రజలకు సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సుమారు 2 లక్షల 10 వేల మంది అన్న క్యాంటీన్లలో భోజనం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 8 కోట్ల 80 లక్షల మందికి భోజనం అందించినట్లు వివరించారు. ప్రతి క్యాంటీన్‌లో సగటున 500 మంది భోజనం చేస్తున్నారని తెలిపారు. నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఈ అన్న క్యాంటీన్ ఓర్వకల్లు, నందికొట్కూరు ప్రాంతాలకు కేంద్రంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయికి అన్న క్యాంటీన్ సేవలను విస్తరించడం హర్షణీయమని, పేదల ఆకలి తీర్చే దిశగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే వెల్లడించారు. పాణ్యం నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ల ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ రమణమూర్తి, మున్సిపల్ ప్రజా ఆరోగ్య విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుర్రప్ప యాదవ్, డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ నాగ శేషారావు, జనసేన అధ్యక్షులు సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుమార్తె ..ప్రతిభ

- ప్రభుత్వ కళాశాలలో చదివి అధిక మార్కులు సాధించిన ఇంటర్ విద్యార్థిని
- ఇంటర్ బై.పి.సి. లో 986 మార్కులు సాధించిన రాణి

మన గళం,కర్నూలు బి.క్యాంప్ : కర్నూలు నగరానికి చెందిన ఆటో డ్రైవర్ అర్జున్ కుమార్తె ఎడిదా రాణి ఇంటర్ ఫలితాల లో బైపీసీలో 986 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పేరెంట్స్ చదువుకోలేదని,వారిచ్చిన ప్రోత్సాహంతో తాను చదివి,మంచి మార్కులు సాధించినట్లు వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ (బి.క్యాంపు) కళాశాలలో తను చదువుకొని మంచి మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అధ్యాపకులకు తాను కృతజ్ఞతలు తెలిపారు.

## సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



మన గళం,కర్నూలు విద్య : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కర్నూలు కు చెందిన ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థినులు తమ సత్తా చాటారు. కార్పొరేట్ కాలేజీ విద్యార్థులకు తాము ఎందులోనూ తీసిపోమంటూ తమ ఉత్తమ ఫలితాలతో నిరూపించారు. కర్నూల్ బిక్యాంపులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి విద్యార్థిని ఎడిద రాణి 986/1000 మార్కులు సాధించగా, ఎంపీసీ విద్యార్థిని కుందన 982/1000 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి కాలేజి లెక్చరర్ల కృషి, విద్యార్థుల దీక్ష కలగలిసి అత్యుత్తమ ఫలితాలు అందుకోగలిగామని, విద్యార్థుల విజయం ఎంతో గర్వంగా ఉందని కాలేజి అధ్యాపక బృదం, తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అసమాన...ప్రతిభావంతులు





మన గళం,కర్నూలు : తెలంగాణ లో ఇంటర్ మొదటి సంవత్సరంలో స్టేట్ రెండవ ర్యాంకును విద్యార్థిని బి. శ్రీ భారతి సాధించారు. అదే ఆంధ్రలో ఇంటర్ మొదటి సంవత్సరంలో స్టేట్ మూడవ ర్యాంకును విద్యార్థిని కే. త్రివేణి సాధించి తమ సత్తా చాటారు. ఆ విద్యార్థులు గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో చదివారు. గడివేముల ఈనాడు రిపోర్టర్ బి శ్యాంసుందర్ రెడ్డి కుమార్తె బి శ్రీ భారతి గడివేముల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల నందు నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివి గత సంవత్సరం 10వ తరగతిలో 600కు గాను 587 మార్పు సాధించి గడివేముల మండల టాపర్గా నిలిచారు. బుధవారం వెలువడిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ అ యాతి కాలేజీ నందు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం.పీ.సీ గ్రూపులో 470 మార్కులకు గాను 468 మార్కు సాధించి తెలంగాణ రాష్ట్రంలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించారు. గడివేముల మండలం గని గ్రామానికి చెందిన కె రాముడు కుమార్తె కే త్రివేణి శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివి గత సంవత్సరం పదవ తరగతిలో 600 మార్కులకు గాను 573 మార్కులు సాధించి గడివేముల మండలంలో రెండో స్థానంలో నిలిచారు. ఆంధ్రలో బుధవారం వెలువడిన ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూల్ చైతన్య కాలేజ్ నందు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం.పీ.సీ గ్రూప్లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ మూడవ ర్యాంకు సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన బి శ్రీ భారతిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ మూడవ ర్యాంకు సాధించిన కే త్రివేణిని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరరావు, మరియు పాఠశాల ఏవో ఎం రాఘవేంద్రరావు,ఉపాధ్యాయులు అభినందించారు.

# అరుదైన పెద్ద ట్యూమర్ శస్త్రచికిత్స విజయవంతం



మన గళం,కర్నూలు వైద్యం : కర్నూల్ మెడికల్ కాలేజీ సర్జరీ విభాగపు వైద్యులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ, ఒక అరుదైన మరియు క్లిష్టమైన కేసులో విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. కర్నూలు జిల్లాకు కొత్త బురుజుకు చెందిన 75 సంవత్సరాల వయసు గల ముత్తయ్య అనే రోగి 6/4/2026 తేదీన కడుపులో నొప్పి, వాపుతో కర్నూల్ గవర్నమెంట్ ఆసుపత్రిలో చేరగా, సర్జరీ విభాగపు ఫస్ట్ యూనిట్ వైద్యులు వైద్యులు వివిధ పరీక్షలు నిర్వహించి పరిశీలించినప్పుడు, రోగికి పొట్ట వెనుక భాగంలో సుమారు 30 సెం.మీ ఐ 20 సెం.మీ పరిమాణంలో భారీ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించారు. ఈ ట్యూమర్ ముఖ్య అవయవాలైన కిడ్నీ వంటి భాగాలకు దగ్గరగా ఉండడం వల్ల శస్త్రచికిత్స అత్యంత క్లిష్టంగా మారింది.ఈ కేసును జనరల్ సర్జరీ విభాగం వైద్య బృందం సమగ్రంగా పరిశీలించి, సమన్వయంతో శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్సలో ట్యూమర్‌ను పూర్తిగా తొలగించడం తో పాటు, అవసరమైన చోట కిడ్నీపై వైద్య జోక్యం చేపట్టి రోగిని ప్రాణాపాయం నుంచి రక్షించారు.ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందంలో వైస్ ప్రిన్సిపల్, సర్జరీ విభాగపు అధిపతి డా. హరి చరణ్, అసోసియేట్ డాక్టర్ విజయబాబు క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డాక్టర్ నరేష్ అసిస్టెంట్లు డాక్టర్ మహేష్ తజ్మహల్ హుస్సేన్, అనస్తీసియా విభాగం నుండి ప్రొఫెసర్ డాక్టర్ రామ శివ నాయక్,డా. అరుణలత డాక్టర్ భార్గవ్,ఇతర వైద్యులు,సిబ్బంది ప్రధాన పాత్ర పోషించారు.శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం స్థిరంగా ఉండి, కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ డిఎంఇ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వైద్య బృందాన్ని అభినందిస్తూ, ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా సంస్థ ప్రతిష్టను మరింత పెంచారని తెలిపారు. కర్నూల్ మెడికల్ కాలేజీ సర్జరీ విభాగపు హెచ్ ఓ డి డా. హరిచరణ్ ఆధ్వర్యంలో నేడు మూడు గంటల పైగా శ్రమించి శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది . వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రోగికి ఉచితంగా సర్జరీ చేసి అన్ని సేవలు అందించడం జరిగిందన్నారు.

# ఆశాజనకంగా మిర్చి ధరలు

హైదరాబాద్, మన గళం : తెలంగాణ రాష్ట్రంలో మిర్చి ధరలు ఈ సీజన్‌లో గణనీయంగా పెరిగి రైతులకు ఊరటనిస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, వరంగల్ వ్యవసాయ మార్కెట్లలో మిర్చి ధరలు భారీగా పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది తేజా రకం ఎండు మిర్చికి మంచి డిమాండ్ ఏర్పడింది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో తేజా మిర్చి క్వింటా రూ.21,000 వరకు పలకగా, ఏసీ రకం మిర్చి రూ.21,580 వరకు ధర సాధించింది. విదేశీ మార్కెట్ల నుంచి, ముఖ్యంగా చైనా నుంచి ఆర్డర్లు పెరగడంతో అంతర్జాతీయ డిమాండ్ గణనీయంగా పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. ఇక ప్రీమియం రకాలైన టమాటా మిర్చి, ఎల్లో మిర్చి ధరలు మరింత ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఈ రకాల మిర్చి క్వింటా ధర రూ.40,000 నుంచి రూ.50,000 వరకు చేరుకోవడం గమనార్హం. చపాట మిర్చి కూడా అధిక ధరలు నమోదు చేస్తూ రైతులకు లాభాలను అందిస్తోంది. ఈ సీజన్ ప్రారంభమైన జనవరి 1 నుంచి ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు సుమారు 13 లక్షల మిర్చి బస్తాలు వచ్చాయి. సీజన్ ముగిసే నాటికి మరో మూడు లక్షల బస్తాలు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. గత ఏడాది ఖమ్మం మార్కెట్‌కు 34 లక్షలకు పైగా మిర్చి బస్తాలు చేరాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధరల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. అప్పట్లో మిర్చి ధర క్వింటాకు రూ.12,500 నుంచి రూ.14,000 వరకు మాత్రమే ఉండగా, ప్రస్తుతం దాదాపు రెట్టింపు స్థాయికి చేరుకుంది. పంట నాణ్యత మెరుగ్గా ఉండడం, అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ పెరగడం, ఇతర రాష్ట్రాల్లో సాగు తగ్గడం వంటి కారణాలు ఈ ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. మొత్తంగా ఈ సీజన్‌లో మిర్చి రైతులకు మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా మారి, మంచి ఆదాయం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు.

గురువారం
16 - 04 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## ఉచిత పథకాల రాజకీయాలు సంక్షేమమా లేక ఆర్థిక సంక్షోభమా?

ప్రస్తుత భారత రాజకీయాల్లో 'ఉచిత పథకాలు' అనేవి ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే అపరిమిత హామీలు ప్రజాస్వామ్య వ్యవస్థను విపరీతంగా ప్రభావితం చేస్తున్నాయి. ఒకవైపు పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం పేరుతో విద్యుత్, రవాణా, మరియు నగదు బదిలీ వంటి పథకాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఇవి అట్టడుగు వర్గాలకు కొంత ఊరటనిస్తున్న మాట వాస్తవమే అయినప్పటికీ, వీటి వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలు దేశ ఆర్థిక పునాదులను కదిలిస్తున్నాయి. 2026 నాటికి అనేక రాష్ట్రాల అప్పులు ఆయా రాష్ట్రాల స్థూల ఉత్పత్తిలో ప్రమాదకర స్థాయికి చేరుకోవడం గమనార్హం.

ఆర్థిక కోణంలో విశ్లేషిస్తే, ఉచిత పథకాల వల్ల ప్రభుత్వాలపై పడుతున్న భారం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో సంక్షేమ పథకాల బడ్జెట్ ఏటా పెరుగుతూనే ఉంది. దీనివల్ల మౌలిక సదుపాయాల కల్పన, విద్యా సంస్థల నిర్మాణం మరియు ఉపాధి కల్పించే పరిశ్రమలపై పెట్టాల్సిన పెట్టుబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఆదాయాన్ని సృష్టించే మార్గాల కంటే, కేవలం పంపిణీ చేసే మార్గాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల దీర్ఘకాలంలో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా 'డెట్-టు-జీడిపి' నిష్పత్తి పెరుగుదలపై పలుమార్లు ఆందోళన వ్యక్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేసింది.

ఇటీవలి కాలంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు మరియు కేంద్ర ఎన్నికల సంఘం సూచనలు ఉచిత పథకాలపై కొత్త మార్గదర్శకాల అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. సంక్షేమం వేరు, ఉచితాలు వేరు అని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఉదాహరణకు, ఉచిత విద్య మరియు నాణ్యమైన వైద్యం అనేది ప్రజల ప్రాథమిక హక్కు మరియు అది మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, కేవలం ఓట్ల కోసమే ఇచ్చే ఉచిత విద్యుత్ లేదా షరతులు లేని నగదు పంపిణీ వంటివి తక్షణ రాజకీయ లాభం కోసమే అని విమర్శలు వస్తున్నాయి. ఈ రకమైన ఉచితాల వల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అవడమే కాకుండా, రాష్ట్రాల క్రెడిట్ రేటింగ్ కూడా పడిపోయే అవకాశం ఉంది.

రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలలో ఇచ్చే హామీలకు నిధుల సేకరణ ఎలా చేస్తారో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఒక్కోసారి ఉచిత పథకాల అమలు కోసం ప్రభుత్వం ఇతర కీలక రంగాలైన వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టుల నిధులను దారి మళ్ళించాల్సి వస్తోంది. ఇది పరోక్షంగా అభివృద్ధిని కుంటుపరుస్తుంది. ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి నగదు ఇవ్వడం కంటే, వారికి ఉపాధి కల్పించి స్వశక్తితో ఎదిగేలా చేయడం ద్వారానే దేశం ఆర్థికంగా పురోగమిస్తుంది. లేనిపక్షంలో, రాష్ట్రాలు దివాలా తీసే పరిస్థితి ఎదురవుతుందని శ్రీలంక లేదా పాకిస్తాన్ వంటి ఉదాహరణలను నిపుణులు గుర్తు చేస్తున్నారు.

ఉచితాల వల్ల ప్రజల్లో సోమరితనం పెరుగుతుందని, ఇది శ్రామిక ఉత్పాదకతపై ప్రభావం చూపుతుందని పారిశ్రామికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉచితంగా వస్తువులు లేదా నగదు లభించినప్పుడు, ప్రజలు కష్టపడి పనిచేయడానికి సుముఖత చూపకపోవచ్చు. ఇది పరోక్షంగా కార్మికుల కొరతకు మరియు వస్తువుల ధరల పెరుగుదలకు (ద్రవ్యోల్బణం) దారితీస్తుంది. సంక్షేమం అనేది ఆపదలో ఉన్న వారికి రక్షణగా ఉండాలి తప్ప, అది ఒక జీవన విధానంగా మారకూడదు. కష్టపడి పని చేసే వర్గాలపై పన్నుల భారం పెంచి, ఆ సొమ్మును ఉచితాలకు వెచ్చించడం సామాజిక అసమానతలకు దారితీస్తుంది.

సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ పథకాల అమలులో పారదర్శకత పెరిగినప్పటికీ, అర్హుల గుర్తింపులో ఇంకా లోపాలు ఉన్నాయి. ధనిక వర్గాలు కూడా ఉచిత సేవలను పొందడం వల్ల నిజమైన పేదలకు అందాల్సిన ఫలాలు అందడం లేదు. ఉచితాల వల్ల వచ్చే తాత్కాలిక సంతోషం కంటే, పిల్లల భవిష్యత్తుకు అవసరమైన నాణ్యమైన శిక్షణ మరియు పారిశ్రామికాభివృద్ధి ముఖ్యమని ప్రజలు గుర్తించాలి. ఓటు వేసేటప్పుడు కేవలం ఉచిత పథకాలను ప్రాతిపదికగా తీసుకోకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్న పార్టీలకే ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది. తాత్కాలిక తాయిలాల కంటే శాశ్వత అభివృద్ధి మిన్న అని గ్రహించాలి. అభివృద్ధి చెందిన దేశాల అనుభవాలను గమనిస్తే, ఏ దేశమూ కేవలం ఉచిత పథకాలతో అభివృద్ధి చెందలేదు. విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు మౌలిక వసతులపై పెట్టుబడి పెట్టడం ద్వారానే అమెరికా, చైనా వంటి దేశాలు ఆర్థిక స్థిరత్వం సాధించాయి. మన దేశంలో కూడా సంక్షేమ పథకాలు కేవలం అత్యవసర వర్గాలకు మాత్రమే లక్ష్యంగా ఉంచి అమలు చేయాలి. రాష్ట్రాల ఆదాయ వనరులను పెంచుకోకుండా కేవలం అప్పులు తెచ్చి ఉచితాలు పంచడం అంటే భవిష్యత్ తరాల నెత్తిన తీరని భారం మోపడమే అవుతుంది. ఈ విధానం వల్ల భావి తరాలకు మనం సంపదను కాకుండా రుణాలను వారసత్వంగా ఇచ్చే ప్రమాదం ఉంది. ఉచిత పథకాలు మరియు దేశాభివృద్ధి మధ్య సమతౌల్యం సాధించినప్పుడే భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా నిలవగలదు. రాజకీయ పార్టీలు స్వల్పకాలిక ఓట్ల కోసం దేశ భవిష్యత్తును పణంగా పెట్టకూడదు. పథకాల రూపకల్పనలో రాజకీయ నాయకులతో పాటు ఆర్థిక నిపుణుల సలహాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సంక్షేమం అనేది పేదరిక సంకెళ్లను తెంచేదిగా ఉండాలి తప్ప, ప్రజలను ప్రభుత్వాలపై శాశ్వతంగా ఆధారపడేలా చేయకూడదు. అభివృద్ధి, ఉపాధి మరియు సామాజిక భద్రత కలగలిసినప్పుడే నిజమైన ప్రజాస్వామ్య విజయం సాధ్యమవుతుంది.

ప్రభుత్వాలు మౌలిక వసతులపై ఖర్చు పెట్టినప్పుడు అది సంపదను సృష్టిస్తుంది, తద్వారా మరిన్ని ఉద్యోగాలు వస్తాయి. కానీ ఉచితాల వల్ల సంపద తరిగిపోతుంది తప్ప కొత్తగా సృష్టించబడదు. ఈ సున్నితమైన అంశంపై మేధావి వర్గం మరియు సామాన్య ప్రజల మధ్య విస్తృత చర్చ జరగాలి. ఏ ఏ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయి, ఏవి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయి అనే దానిపై స్పష్టమైన వర్గీకరణ ఉండాలి. ఉచితాల సంస్కృతి నుండి బయటపడి, అభివృద్ధి సంస్కృతి వైపు అడుగులు వేయడం ద్వారానే దేశం సుస్థిరమైన పురోగతిని సాధిస్తుంది. సంక్షేమం అనేది అవసరానికి ఆసరాగా ఉండాలి, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా సాగాలి. ఈ రెండింటి మధ్య సన్నని గీతను దాటితే ఆర్థిక అరాచకం ఏర్పడుతుంది. రాష్ట్రాల మధ్య ఉచిత పథకాల పోటీ అనేది దేశ ఆర్థిక సమగ్రతకు సవాలుగా మారుతోంది. ఈ విషయంలో ఒక జాతీయ విధానం రూపొందించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజలు కూడా తాత్కాలిక ప్రయోజనాల కంటే దేశ ఉజ్వల భవిష్యత్తును కాంక్షించి తమ తీర్పును ఇవ్వాలి. అప్పుడే మనం భావి తరాలకు గర్వించదగ్గ, ఆర్థికంగా బలమైన భారతదేశాన్ని అందించగలం.

# ఇంటర్ ఫలితాల్లో కస్తూరిబా గాంధీ విద్యార్థుల హవా

మన గళం,ఆత్మకూరు : నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కస్తూరిబా గాంధీ విద్యాలయ బాలికల కళాశాల లో బైపిసి గ్రూప్ 2025 - 26 సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ 81% ఫలితాలు, సెకండ్ ఇయర్ లో 97% ఫలితాలతో ఘనవిజయం సాధించారని కేజీబీవీ ప్రిన్సిపల్ వి.శ్యామల తెలియజేశారు. సెకండ్ ఇయర్ 97% ఫలితాలతో జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందని అన్నారు. సెకండ్ ఇయర్ 30 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, సెకండ్ ఇయర్ ఫలితాలలో 973/1000 మార్కులతో ఎం. మౌనిక మొదటి స్థానంలో, 942/1000 మార్కులతో ఎస్.స్వీటీ గ్లోరీ సుజిత ద్వితీయ స్థానంలో, 929/1000 మార్కులతో ఎస్.కళ్యాణి తృతీయ స్థానంలో నిలిచారు. ఫస్ట్ ఇయర్లో 37 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఫస్ట్ ఇయర్ నందు జి.దుర్గ 445 మార్కులకు 442 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిందని, ద్వితీయ స్థానంలో ఈ.హర్షిత 416/445 మార్పులతో ప్రభంజనం సృష్టించారని, ఇంత మంచి మార్కులు రావడంతో ఉపాధ్యాయులను, సిబ్బందిని, మంచి ఫలితాలను సాధించిన విద్యార్థుల పట్ల కేజీబీవీ ప్రిన్సిపల్ వి.శ్యామల ఆనందం వ్యక్తపరుస్తూ అభినందించారు.



# కార్మికుల హక్కుల కోసం నంద్యాలలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

మన గళం గూడూరు: ఆంధ్రప్రదేశ్లోని నంద్యాల జిల్లా నంద్యాలలో ఈనెల 17 18 19 తేదీల్లో జరిగే సిఐటియు 17వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏప్రిల్ 17వ తేదీ నంద్యాల పట్టణంలో ఉదయం 10 గంవలకు కార్మిక మహా ప్రదర్శన 11 గంవలకు బహిరంగ సభ ఉంటుంది, ఈ ప్రదర్శన బహిరంగ సభలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి జే, మోహన్, పిలుపునిచ్చారు నంద్యాలలో జరిగే సీఐటీయూ రాష్ట్ర మహాసభల జయప్రదం కొరకు గూడూరు లోని సిఐటియు కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సీఐటీయూ జెండాను సిఐటియు నాయకులు నాగేష్ అధ్యక్షతన సీనియర్ నాయకులు దానమన్న జెండానా ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్ మాట్లాడుతూ



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాలను హక్కులను హరించి వేస్తూ, దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి పనిచేస్తున్నదని,1926 నుండి పోరాడి సాధించుకున్న 29 రకాల చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తున్న ఈ తరుణంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలో రాబోయే మూడు సంవత్సరాల పాటు కార్మికులు ఐక్యంగా సంఘటితమై కేంద్ర ప్రభుత్వ మెడలు వంచే విధంగా దిశ నిర్దేశం చేసే మహాసభ అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఉన్న స్కీం వర్కర్లకు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని కార్మికులకు ఎనిమిది గంటల పనిని రద్దుచేసి 12 గంటల పనిని కొనసాగిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనడం చట్ట విరుద్ధమన్నారు, కోర్టుల తీర్పుల ద్వారా కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం చేయాలని తీర్పులు వచ్చిన పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు ఉత్తర ప్రదేశ్ లోయడ పట్టణంలో కార్మికులు కనీస వేతనం కోసం రోడ్డు ఎక్కితే సమస్యలు పరిష్కారం చేయాల్సిన యజమానులు ప్రభుత్వ అధికారులు పోలీసులతో లాఠి చార్జ్ చేయించడం దుర్మార్గమన్నారు, ఇటువంటి తరుణంలో మన ఉమ్మడి జిల్లా నంద్యాల పట్టణంలో సిఐటియూ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభలకు ఒక్కొక్క కార్మికుడు ఒక్కొక్క అడుగు వేసి మహాశక్తిగా మారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మిక శక్తి ఏమిటో తెలియజేయాలని పిలుపునిచ్చారు. అందుకే 17వ తేదీన నంద్యాలలో జరిగే మహా ప్రదర్శన బహిరంగ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం నాయకులు. కొమ్మరాజు, చిన్న రాజు, కోళ్ల రవి, అబ్రహం, సుధాకర్, ప్రభుదాస్, డేవిడ్, ఆటో యూనియన్ నాయకులు భగవాన్ దాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# జౌళి శాఖ ఆఫీసు ఎదురుగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం చేనేత కార్మికులు ధర్నా






మన గళం కోడుమూరు: కర్నూలులో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కర్నూలు జిల్లా కమిటీ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ ఆఫీసు వద్ద ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం చేనేత కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కనికే లక్ష్మన్న అధ్యక్షత నిర్వర్తించడమైనది ఈ సందర్భంగా చేనేత కార్మిక సంగం జిల్లా కార్యదర్శి కామర్తి రాజు మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత చేనేత ప్రధాన వృత్తి గా ప్రసిద్ధి చెందిన పరిశ్రమ కార్పొరేట్ విధానాల వలన సంక్షోభంలో చిక్కుకున్నది తత్ఫలితంగా చేనేత కార్మికులు ఆకలి చావులు ఆత్మహత్యలకు బలవుతున్నారు కర్నూలు జిల్లాలో కోడుమూరు ఎమ్మిగనూరు గుడికల్లు నందవరము నాగులదిన్నె ముడుమలకుర్తి ఎర్రగుడి గోనెగండ్ల ఆదోని కొత్తకోట గ్రామాలలో చేనేత కార్మికులు చేతివృత్తులపై ఆధారపడి ఉన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేతపై జిఎస్టి వేయడంతో చేనేత రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడింది కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించాలని చెబుతున్న చేనేతపై తగ్గించకపోవడం చాలా బాధాకరం రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇస్తున్న నేతన్న నేస్తం పథకం కూటమి ప్రభుత్వం అమలు జరపలేదు బడ్జెట్లో చేనేతకు కేటాయింపులు కూడా లేవు 200యూనిట్లు ఉచిత కరెంటు అమలు జరగడం లేదు చేనేతలకు 25 వేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన 25 వేల రూపాయలు స్కీము అమలు జరపలేదు కనుక చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేనేత పరిశ్రమ రక్షణకు. ప్రతి చేనేత కార్మికునికి వృత్తుల వారికి 25 వేల రూపాయలు స్కీములు అమలు, ప్రతి చేనేత కార్మికునికి ఉపవృత్తుల వారికి 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు జరపాలి. సహకార సంఘాలకు చెల్లించాల్సిన 176 కోట్లరూపాయలు వెంటనే విడుదల చేయాలి. ఆప్కో సహకార సంఘాల వద్ద కొనుగోలు చేసిన బట్టలకు డబ్బు వెంటనే విడుదల చేయాలి. త్రిఫ్ట ఫండ్ కింద చేనేత కార్మికులకు ఇవ్వవలసిన 27 కోట్ల డబ్బు వెంటనే విడుదల చేయాలి. ఇల్లు లేని చేనేత కార్మికులకు మూడు సెంట్లు స్థలంలో మగ్గము షెడ్డు తో కూడిన ఇల్లు నిర్మించి ఇవ్వాలి. చేనేతపై జిఎస్టి పూర్తిగా రద్దు చేయాలి. చేనేత కార్మికుల ఇండ్ల కొరకు ఇచ్చిన రుణాలు రద్దుచేసి వారి ఇంటి పట్టా తిరిగి వారికి ఇవ్వాలి. సహకార సంఘాల బకాయిలు రద్దు చేయాలి. చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. పై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కర్నూలు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారులకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన చేనేత కార్మికులు ఈ సందర్భంగా అందజేశారు ఈ కార్యక్రమంలో కోడుమూరు నుంచి మాజీ చేనేతసొసైటీ అధ్యక్షుడు టిసి వీరన్న, జిపి వీరన్న , ఎస్ గంగాధర్, కే మునుస్వామి ఎమ్మిగనూరు నుంచి భరణి కాలప్ప కొత్తకోట గ్రామం నుంచి ఈశ్వరు. వివిధ గ్రామాల చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైలులో నిశ్శబ్ద నిబంధనలు

న్యూఢిల్లీ, మన గళం :రైలు ప్రయాణంలో తోటి ప్రయాణికుల ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై భారతీయ రైల్వే కఠిన చర్యలకు సిద్ధమైంది. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ కొత్త నిబంధనలు అమలు చేస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గట్టిగా మాట్లాడటం, మొబైల్ ఫోన్లలో లౌడ్ స్పీకర్తో పాటలు వినడం వంటి చర్యలపై నియంత్రణ విధించింది.ఈ మేరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు సమయాన్ని 'నిశ్శబ్ద సమయం'గా ప్రకటించారు. ఈ సమయంలో ప్రయాణికులు మొబైల్ ఫోన్లలో పాటలు వినాలంటే తప్పనిసరిగా ఇయర్ఫోన్లు ఉపయోగించాలి. లౌడ్ స్పీకర్లో పాటలు వినడం, సినిమాలు చూడడం పూర్తిగా నిషేధం. అలాగే ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఫోన్ సంభాషణలు కూడా తక్కువ స్వరంతో నిర్వహించాల్సి ఉంటుంది.ఇక రాత్రి 10 గంటల తర్వాత కోచ్లలో నైట్ లాంప్ మినహా మిగతా లైట్లు ఆఫ్ చేయడం తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనగా పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా ప్రయాణికులకు సుఖమైన నిద్ర వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో రైల్వే శాఖ ముందుకొచ్చింది.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై రైల్వే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నారు. పరిస్థితి తీవ్రతను బట్టి భారీ జరిమానా విధించడం తో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించే వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా పర్యవేక్షణ కూడా పెంచుతున్నారు.ప్రయాణ సమయంలో ఎవరైనా ఈ నియమాలను ఉల్లంఘిస్తే, వెంటనే రైల్వే సిబ్బందికి లేదా సహాయ కేంద్రం 139 నంబర్కు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు అందిన వెంటనే రైల్వే సిబ్బంది లేదా భద్రతా సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని తగిన చర్యలు తీసుకుంటారు.ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, ప్రశాంతంగా మార్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సాధారణ ప్రయాణికులు స్వాగతిస్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు

**– అకస్మిక తనిఖీలో గైర్హాజరు సిబ్బందిపై చర్యలకు ఆదేశాలు – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మన గళం,నంద్యాల : మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై సమగ్రంగా ఆరా తీసిన కలెక్టర్, సిబ్బంది నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో ఉదయం 10:10 గంటల వరకు ఇద్దరు వైద్యులు, ఒక ల్యాబ్ టెక్నీషియన్, ఒక ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాలేదని గుర్తించారు. అంతేకాకుండా విధులకు హాజరుకాని ముగ్గురు సిబ్బంది తరపున ఎమ్పీహెచ్ఓ ద్వారా మూమెంట్ రిజిస్టర్‌లో సంతకాలు చేయడం వెలుగులోకి రావడం తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్, సంబంధిత ఐదుగురు సిబ్బందిపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సేవల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా, ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని, అందువల్ల సేవలలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.

# జలధార-జలహారతి కార్యక్రమంలో భౌగోళిక సాంకేతికతల వినియోగం



- **నీటి భద్రత పెంపుకు ఏపిఎస్ఏసి ప్రత్యేక చర్యలు**
- **జిల్లా, మండల స్థాయి జల వనరుల మ్యాపుల సమర్పణ**
- **జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న జలాధార – జలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయం, తాగునీటి సరఫరా మరియు భూగర్భ జలాల పునరుద్ధరణ లక్ష్యంగా భౌగోళిక సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ , ఐటి & ఈసీ విభాగం ఆధ్వర్యంలో జిల్లాకు నియమితులైన శాస్త్రవేత్త కె. లక్ష్మీకాంత రెడ్డి జిల్లా, మండల స్థాయి జల వనరుల మ్యాపుల వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త జిల్లా కలెక్టర్‌తో సమావేశమై, జిల్లా మరియు మండల స్థాయిలో రూపొందించిన భౌగోళిక పటాలను సమర్పించారు. ఈ మ్యాపులలో వాగులు, కాలువలు, చెరువులు, నదులు, రిజర్వాయర్లు వంటి ఉపరితల జల వనరుల వివరాలతో పాటు జిల్లా, మండలాలు, గ్రామాలు, నివాస ప్రాంతాల పరిపాలనా సరిహద్దులు పొందుపరిచారు. అదనంగా రైల్వే మార్గాలు, రహదారి జాలం వంటి మౌలిక వసతుల వివరాలు కూడా చేర్చబడ్డాయి. ఈ పటాలు సాగునీటి శాఖకు గ్రామ స్థాయిలో ప్రణాళికలు రూపొందించడంలో, సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడంలో కీలకంగా ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో నీటి భద్రతను మెరుగుపర్చడమే లక్ష్యంగా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

- **గైర్హాజరు, నిర్లక్ష్యంపై కఠిన చర్యలు**
- **ఆన్‌లైన్ హాజరు నమోదుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**
- **పిజిఆర్ఎస్ ఫిర్యాదులు సమయానికి పరిష్కరించాలి**
- **పారిశుధ్యంపై గ్రామస్థుల ఫిర్యాదులకు వెంటనే పరిష్కరించండి**
- **జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**

మనగళం,మహానంది/నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు గ్రామస్థులకు సమర్థవంతంగా చేరాలంటే సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం, అబ్బిపురం గ్రామాలలోని స్వర్ణ గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై కలెక్టర్ సమగ్రంగా ఆరా తీశారు. ముఖ్యంగా సిబ్బంది ఆన్‌లైన్ హాజరు నమోదును పరిశీలించి, విధులకు సమయానికి హాజరై బాధ్యతాయుతంగా సేవలు అందించాలని స్పష్టం చేశారు. హాజరు నమోదులో ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం గమనించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు గ్రామస్తులతో మాట్లాడిన కలెక్టర్, సచివాలయ సిబ్బంది ప్రవర్తన, సేవల నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ సేకరించారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం పెంచాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే వినతులను నిర్లక్ష్యం చేయకుండా, నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని, వెంటనే అన్ని ప్రాంతాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. సచివాలయ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ



కావాలంటే క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవా దృక్పథం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా, సమయానికి అందేలా ప్రతి సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

# ‘100 రోజుల జలధార’తో భూగర్భ జలాల పెంపు

- **నంద్యాలలో నీటి కొరత నివారణకు సమగ్ర కార్యాచరణ**
- **వాగుల పునరుద్ధరణ, క్యాస్కేడ్ వ్యవస్థల బలోపేతంపై దృష్టి**
- **పెన్నా-కృష్ణా బేసిన్ల ఆధారంగా ప్రణాళికలు**
- **389 పనులతో నీటి నిర్వహణ యాక్షన్ ప్లాన్ సిద్ధం**
- **జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

మన గళం,నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ‘100 రోజుల జలధార’ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, జిల్లాలో భూగర్భ జలాల మట్టాన్ని 3 నుండి 6 మీటర్ల వరకు పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ‘100 రోజుల జలధార’ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ శివశంకర్ రెడ్డి, భూగర్భ జల అధికారి రఘురాం, డ్వామా పీడీ సూర్యనారాయణ, జలదార కార్యక్రమ ప్రత్యేక అధికారి లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ‘100 రోజుల జలధార’ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి భూగర్భ జల మట్టాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాగుల పునరుద్ధరణ, క్యాస్కేడ్ వ్యవస్థల బలోపేతం, స్ట్రీమ్ కనెక్టివిటీ, భాగస్వామ్య భూగర్భ జలాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తేమగా లేని పొడి వాతావరణం.. నీటి కొరత సవాళ్లు : నంద్యాల జిల్లాలో తేమగా లేని పొడి వాతావరణ పరిస్థితులు ఉండటంతో, భూగర్భ జలాలు ప్రధానంగా వర్షాధారంగా ఉంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. సాగు కోసం అధికంగా భూగర్భ జలాలపై ఆధారపడటం వల్ల అనేక మండలాల్లో నీటి మట్టాలు తగ్గిపోవడంతో పాటు కాలానుగుణంగా నీటి కొరత తీవ్రంగా మారుతోందన్నారు.

పెన్నా – కృష్ణా బేసిన్ల ప్రాధాన్యం : జిల్లాలో 70 శాతం విస్తీర్ణం పెన్నా బేసిన్ పరిధిలో ఉండగా, మిగిలిన 30 శాతం కృష్ణా బేసిన్‌లో ఉందన్నారు. కుందేరు, గుండ్లకమ్మ వంటి ఉపబేసిన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, మొత్తం 46 మైక్రో బేసిన్ల ఆధారంగా సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ట్యాంక్ క్యాస్కేడ్ వ్యవస్థల బలోపేతం : జిల్లాలో 330 చెరువుల్లో 27 క్యాస్కేడ్ వ్యవస్థలు ఉండి, అవి 86 చెరువులను అనుసంధానిస్తున్నాయని తెలిపారు. క్యాస్కేడ్ కనెక్టివిటీ, స్ట్రీమ్ కనెక్టివిటీ మెరుగుపరచడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

389 పనులతో యాక్షన్ ప్లాన్ సిద్ధం : జిల్లాలో నీటి నిర్వహణకు సంబంధించి 389 పనులను గుర్తించి, ఫీడర్ ఛానళ్లు శుభ్రపరచడం, డీ-సిల్టింగ్, చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 407 పనుల డేటా సేకరణ జరగగా, 155 పనులను ధృవీకరించి, మిగిలినవి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.




క్షేత్రస్థాయిలో సమస్యలు – వెంటనే పరిష్కారం అవసరం : కాలువలు గడ్డి, పిచ్చి మొక్కలతో నిండిపోవడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని, వీటి తొలగింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద జంగిల్ క్లీనింగ్ పనులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల సంక్షోభ మండలాలపై ప్రత్యేక దృష్టి : జిల్లాలో 11 మండలాల్లో భూగర్భ జలాల సమస్య తీవ్రంగా ఉందని పేర్కొంటూ, పాణ్యం, డోన్, బేతంచెర్ల, బనగానపల్లి, సంజామల, కొలిమిగుండ్ల వంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రిడ్జ్ టు వ్యాలీ కాన్సెప్ట్ ద్వారా నీటి నిల్వను పెంచాలని తెలిపారు.

ఫార్మ్ పాండ్స్, చెక్ డ్యామ్ ల వినియోగం : ఇప్పటివరకు 22,221 ఫార్మ్ పాండ్స్, చెక్ డ్యామ్ ల ద్వారా నీటిని నిల్వ చేసినప్పటికీ, ఇంకా నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చెరువుల మొత్తం నిల్వ సామర్థ్యం 5.5 టీఎంసీగా ఉన్నప్పటికీ, దీన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.

టెక్నాలజీ వినియోగం – పారదర్శకతకు ప్రాధాన్యం : పనుల పురోగతిని యాప్ ద్వారా నమోదు చేయడంలో ఉన్న సాంకేతిక సమస్యలను త్వరగా పరిష్కరించాలని, జియో ట్యాగింగ్, రియల్ టైమ్ డేటా అప్డేట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అధికారులు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలనలు చేయాలని సూచించారు.

నీటి భద్రతే ప్రధాన లక్ష్యం : జిల్లాలో నీటి వనరుల సమగ్ర వినియోగం, భూగర్భ జలాల రీచార్జ్, వాగుల పునరుద్ధరణ ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు.

గురువారం
16 - 04 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఆలూరులో ఘనంగా అన్న క్యాంటీన్ ప్రారంభం

– రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆకలి తీర్చడమే చంద్రబాబు లక్ష్యం. – ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి.






(ఆలూరు మనగళం): రాష్ట్ర వ్యాప్తంగా 62 అన్న క్యాంటీన్లు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభంలో భాగంగా బుధవారం ఆలూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ను నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, కూటమి నేతలు, అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఐదు రూపాయలకే భోజనాన్ని ఆమె స్వయంగా పేదలకు వడ్డించి వారితోపాటు భోజనం చేస్తూ భోజనం రుచి, సుచి ని అడిగి తెలుసుకున్నారు. వారు సంతృప్తి వ్యక్తం చేయడంతో పేద వారికి 5 రూపాయలకే భోజనం అందించనున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. గతంలో సైకో జగన్ పేదల కడుపు కొట్టి అన్న క్యాంటీన్ లను మూసివేసిన సైకో అని మండిపడ్డారు. ఈ రోజు రాష్ట్రంలో 62 అన్న క్యాంటీన్ లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించడంతో రాష్ట్రంలో మొత్తం 269 అన్న క్యాంటీన్లు అని, త్వరలోనే మరో 72 ప్రారంభం కానున్నాయని తెలియజేశారు. ఆలూరు వెనుకబడిన ప్రాంతమని అన్ని మండలాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభం అయ్యేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఇంత అభివృద్ధి చేస్తుంటే వైయస్సార్ ఎమ్మెల్యే విరుపాక్షి ఓర్వలేక మీడియా ముందుకు వచ్చి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎన్నిసార్లు ఆయనకు తెలియజేసిన వారి ప్రవర్తన మారలేదని ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. నేడు అన్న క్యాంటీన్లు ప్రారంభోత్సవం రోజే మంత్రి నారా లోకేష్ ను తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం శుభ పరిణామం అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనల నుంచి పుట్టిన అన్న క్యాంటీన్లు. రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలి తీరుస్తున్నాయి. అక్షయపాత్రలో తయారైన రుచి, శుచితో కూడిన ఆహారం అన్న క్యాంటీన్లలో వడ్డిస్తున్నారు. రోజు లక్షలాదిమంది ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు తెచ్చిన సీఎం చంద్రబాబును అన్నదాత సుఖీభవ అని ఆశీర్వదిస్తున్నారు అన్నారు



# మానవ స్వరం ప్రాముఖ్యత

- ప్రపంచ స్వరం దినోత్సవ విశిష్టత
- నిత్య జీవితంలో స్వరపేటిక పనితీరు
- ఆరోగ్యకరమైన గొంతు కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు




డెస్క్, మన గళం : మానవ జీవన గమనంలో సంభాషణ అనేది ఒక అద్భుతమైన వరం. మన ఆలోచనలను, భావాలను మరియు అవసరాలను ఇతరులకు వివరించడానికి గొంతు ప్రధాన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రతి ఏటా ఏప్రిల్ 16న నిర్వహించే 'ప్రపంచ స్వరం దినోత్సవం' మనలోని ఈ ప్రత్యేక సామర్థ్యాన్ని గౌరవించడానికి ఒక వేదికగా నిలుస్తుంది. కేవలం ధ్వనిని ఉత్పత్తి చేయడమే కాకుండా, ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని మరియు ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించే శక్తి ఒక్క స్వరానికే ఉంది. సమాజంలో మన గుర్తింపును చాటడంలో మాట ఎంత కీలకమో, ఆ మాటను స్పష్టంగా వినిపించే గొంతు ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. స్వరపేటిక లేదా వాయిస్ బాక్స్ అనేది మన గొంతులో ఉండే ఒక సున్నితమైన అవయవం. ఇది గాలి ప్రకంపనల ద్వారా ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది. మనం మాట్లాడే ప్రతి మాట వెనుక కొన్ని వందల కండరాల పనితీరు దాగి ఉంటుంది. అందుకే గొంతులో చిన్నపాటి ఇబ్బంది కలిగినా మన దైనందిన జీవితం అస్తవ్యస్తమవుతుంది. ముఖ్యంగా భావ వ్యక్తీకరణకు స్వరం కీలకం కాబట్టి, దాని పనితీరును అర్థం చేసుకోవడం ప్రాథమిక అవసరం. స్వరం దెబ్బతింటే అది కేవలం మాటకే పరిమితం కాకుండా, మన సామాజిక మరియు వృత్తిపరమైన సంబంధాలపై కూడా ప్రభావం చూపుతుంది.

నేటి వేగవంతమైన ప్రపంచంలో గొంతు సమస్యలు సర్వసాధారణంగా మారిపోయాయి. కాలుష్యం, ధూమపానం మరియు సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వల్ల స్వరపేటికపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. గొంతు బొంగురుపోవడం, మాటలో మార్పు రావడం లేదా గొంతులో ఏదో అడ్డుపడినట్లు అనిపించడం వంటివి ప్రాథమిక లక్షణాలు. వీటిని సాధారణంగా భావించి నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో నోటి క్యాన్సర్ వంటి తీవ్ర వ్యాధులకు దారితీసే అవకాశం ఉంది. కాబట్టి గొంతులో వచ్చే చిన్న మార్పును కూడా నిశితంగా గమనిస్తూ, తగిన సమయంలో వైద్యులను సంప్రదించడం ద్వారా పెను ముప్పుల నుండి తప్పించుకోవచ్చు.


వృత్తిపరంగా గొంతును ఎక్కువగా ఉపయోగించే వారిలో స్వర సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయులు, గాయకులు, రాజకీయ నాయకులు మరియు మీడియా ప్రతినిధులు తమ స్వరాన్ని నిరంతరం ఒత్తిడికి గురిచేయాల్సి వస్తుంది. ఇలాంటి వారు వాయిస్ రెస్ట్ లేదా గొంతుకు విశ్రాంతి ఇవ్వడం చాలా అవసరం. గొంతును అతిగా ఉపయోగించడం వల్ల స్వర తంత్రులు దెబ్బతిని శాశ్వత నష్టం కలిగే ప్రమాదం ఉంది. అందుకే మాట్లాడే విధానంలో మెళకువలు పాటించడం మరియు వృత్తిపరమైన శిక్షణ తీసుకోవడం ద్వారా స్వరాన్ని దీర్ఘకాలం పాటు క్షేమంగా ఉంచుకోవచ్చు.
ఆరోగ్యకరమైన గొంతు కోసం నీరు తాగడం అనేది అత్యంత సులభమైన మరియు ప్రభావవంతమైన మార్గం. స్వరపేటిక తేమగా ఉన్నప్పుడు మాత్రమే అది సరైన రీతిలో ధ్వనిని ఉత్పత్తి చేయగలదు. ప్రతిరోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగడం వల్ల గొంతు పొడిబారకుండా ఉంటుంది. చల్లటి పానీయాలు మరియు అధికంగా ఐస్ ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది. అలాగే కెఫీన్ కలిగిన కాఫీ, టీ వంటివి గొంతును పొడిబారుస్తాయి కాబట్టి వాటి వినియోగాన్ని తగ్గించాలి. గొంతును తేమగా ఉంచుకోవడం వల్ల ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ లభిస్తుంది. మానసిక ఒత్తిడి కూడా గొంతుపై ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మనం ఆందోళనగా ఉన్నప్పుడు గొంతులోని కండరాలు బిగుసుకుపోయి మాట తడబడుతుంది. కాబట్టి ప్రశాంతంగా ఉండటం, యోగా మరియు ధ్యానం చేయడం వల్ల గొంతు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ముఖ్యంగా శ్వాస సంబంధిత వ్యాయామాలు లేదా ప్రాణాయామం చేయడం వల్ల ఊపిరితిత్తుల నుండి వచ్చే గాలిపై నియంత్రణ లభిస్తుంది. దీనివల్ల మనం మాట్లాడేటప్పుడు గొంతుపై తక్కువ ఒత్తిడి పడుతుంది మరియు మాటలో గాంభీర్యం పెరుగుతుంది. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత స్వర మాధుర్యానికి దోహదపడుతుంది. ప్రస్తుత సమాజంలో స్వరం అనేది కేవలం కమ్యూనికేషన్ సాధనం మాత్రమే కాదు, అది ఒక ఉపాధి మార్గం కూడా. డబ్బింగ్ కళాకారులు, రేడియో జాకీలు మరియు ఆడియో బుక్ రీడర్లు తమ స్వరంతోనే జీవనోపాధిని పొందుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత డిజిటల్ మాధ్యమాల్లో వాయిస్ ఓవర్లకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో గొంతును ఒక ఆస్తిగా భావించి దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మన మాట ఇతరులను ఆకట్టుకోవాలన్నా, మన అభిప్రాయాలు బలంగా వినిపించాలన్నా ఆరోగ్యకరమైన స్వరం ఎంతో అవసరం. ప్రపంచ స్వరం దినోత్సవం సందర్భంగా మన గొంతు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రకృతి ప్రసాదించిన ఈ అమూల్యమైన వరాన్ని నిర్లక్ష్యం చేయకుండా, చిన్నపాటి జాగ్రత్తలతో సంరక్షించుకుందాం. స్పష్టమైన మాట, మధురమైన గొంతు మన విజయానికి సోపానాలుగా మారుతాయి. ఆరోగ్యకరమైన స్వరం ద్వారా మన భావాలను ప్రపంచానికి చాటి చెపుదాం. మన స్వరం మన శక్తి, దానిని కాపాడుకోవడం మన కర్తవ్యం. రేపటి తరాలకు కూడా స్వర ప్రాధాన్యతను వివరిస్తూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం.

## జాతీయ రహదారులపై కొత్త టోల్ నిబంధనలు



న్యూఢిల్లీ, మన గళం: దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై టోల్ విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు అమలు చేసింది. ముఖ్యంగా ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాణిజ్య వాహనాలపై కఠిన చర్యలు తీసుకునే కొత్త నిబంధనలు నేటి నుంచే అమల్లోకి వచ్చాయి. ఈ మార్పులతో పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే వాహనాలపై భారీ జరిమానాలు విధించనున్నారు.ఈ మేరకు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో కొత్త విధానం అమలు అవుతోంది. కేంద్ర రవాణా శాఖ తీసుకొచ్చిన తాజా సవరణ నిబంధనల ప్రకారం, వాహనాలు అనుమతించిన లోడ్ పరిమితిని దాటితే అదనపు టోల్ రుసుము విధించనున్నారు.నిబంధనల ప్రకారం 10 శాతం వరకు ఓవర్‌లోడ్ ఉన్న వాహనాలకు జరిమానా ఉండదు. అయితే 10 నుంచి 40 శాతం వరకు అధిక లోడ్ ఉంటే సాధారణ టోల్ ఫీజుకు రెండింతలు వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్ ఉంటే నాలుగు రెట్లు వరకు జరిమానా విధించనున్నారు. ఈ జరిమానాలను కూడా తప్పనిసరిగా డిజిటల్ విధానంలోనే చెల్లించాలి.టోల్ ప్లాజాల వద్ద డిజిటల్ తూకం పరికరాలను ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ఈ పరికరాలు అందుబాటులో ఉన్న చోట్ల మాత్రమే ఓవర్‌లోడ్ తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించనున్నారు. ఈ చర్యల ద్వారా రహదారుల పరిరక్షణ, ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.ఇక టోల్ చెల్లింపుల విషయంలో కూడా మార్పులు తీసుకొచ్చారు. నగదు చెల్లింపులను పూర్తిగా నిలిపివేసి, ఫాస్టాగ్ మరియు యూపీఐ వంటి డిజిటల్ మార్గాల ద్వారా మాత్రమే టోల్ రుసుములు స్వీకరిస్తున్నారు. టోల్ చెల్లించకుండా వెళ్లే వాహనాలపై కూడా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.మొత్తంగా ఈ కొత్త నిబంధనలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచిస్తున్నారు. రహదారి భద్రత, మౌలిక సదుపాయాల పరిరక్షణ కోసం తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రభావం చూపనుంది.

## యూపీఐ చెల్లింపులకు కొత్త నిబంధనలు




ముంబై, మన గళం : డిజిటల్ చెల్లింపుల్లో విస్తృతంగా వినియోగంలో ఉన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త మార్పులకు శ్రీకారం చుట్టింది. యూపీఐ ద్వారా రూ.10 వేలకుపైగా నగదు పంపినప్పుడు ఒక గంట పాటు 'వెయిటింగ్ సమయం' అమలు చేయాలనే ప్రతిపాదనపై తాజాగా వివరణ ఇచ్చింది.ప్రస్తుతం యూపీఐ ద్వారా చెల్లింపులు క్షణాల్లో పూర్తవుతుండగా, సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో ఈ కొత్త నిబంధనలను తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదన ప్రకారం, కొత్తగా ఎవరైనా లబ్ధిదారునికి రూ.10 వేలకుపైగా నగదు పంపితే, ఆ లావాదేవీ వెంటనే పూర్తికాకుండా ఒక గంట తర్వాతే ఆ మొత్తము లబ్ధిదారుడి ఖాతాలో జమ అవుతుంది.అయితే ఈ నిబంధనకు కొన్ని మినహాయింపులు కూడా ఉన్నాయి. ఇప్పటికే నమోదైన లబ్ధిదారులకు లేదా వ్యాపారులకు చెల్లింపులు చేస్తే ఎలాంటి ఆలస్యం ఉండదు. అలాగే వినియోగదారులు తమకు నమ్మకమైన వ్యక్తులను ముందుగానే 'వైట్ లిస్ట్'లో చేర్చుకుంటే, వారికి చేసే చెల్లింపులు వెంటనే పూర్తవుతాయి. కొత్త లబ్ధిదారులకు మాత్రమే ఈ వెయిటింగ్ సమయం వర్తిస్తుంది.ఈ మార్పులపై బ్యాంకులు, ఆర్థిక సాంకేతిక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యూపీఐ చెల్లింపుల వేగమే దీనికి ప్రధాన ఆకర్షణగా ఉండగా, ఒక గంట ఆలస్యం చేయడం వల్ల వినియోగదారులు నగదు లావాదేవీల వైపు మళ్లే అవకాశముందని వారు భావిస్తున్నారు.ఇక నిపుణులు కూడా ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సైబర్ మోసాలను తగ్గించేందుకు చర్యలు అవసరమే అయినప్పటికీ, చెల్లింపులను ఆలస్యం చేయడం కంటే మోసగాళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.మొత్తంగా చూస్తే ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే యూపీఐ లావాదేవీలపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. వేగవంతమైన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థపై ఇది ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉంది.

# కష్టపడిన వారికి, విధేయులకు పెద్దపీట..వేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు

**- డీసీఎంస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై. నాగేశ్వరరావు యాదవ్**



మన గళం,కర్నూలు : బుధవారం తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, టీడీపీ పార్టీ పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించిన నేపథ్యంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంత్రి నారా లోకేశ్ నియమితులైన సందర్భంగా ఆయనకు డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్లకు గౌరవం, కొత్తవారికి అవకాశాలు, విధేయత, కష్టపడే తత్వం, అనుభవం ఆధారంగా పదవులను ఇచ్చారని, గతానికి భిన్నంగా పార్టీ కమిటీల కూర్పుతో సీఎం కొత్త పుంతలు తొక్కారన్నారు. గత కొంతకాలంగా చెబుతున్నట్లే టీడీపీ బలోపేతానికి కష్టపడిన వారికి, విధేయులకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ సాక్షి గణపతి స్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (15.04.2026) ఉదయం సాక్షి గణపతి స్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకట హర చవితి రోజులు మరియు పౌర్ణమి రోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజా దికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షి గణపతి స్వామి వారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామి వారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : త్రయోదశి సందర్భంగా ఈ రోజు (15.04.2026) నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతుంది.ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా)ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 59 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు.ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ, న్యూఢిల్లీ నుండి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు.అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును లేదా ద్వారా చెల్లింపు చేయవచ్చు. నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు.అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును.కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 లను సంప్రదించవచ్చును.

# ఆలయ ప్రాంగణములోని వీర భద్ర స్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (15.04.2026) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# ఒకే పంట వేయకుండా మిశ్రమ పంటలు వేసుకున్న రైతులకు లాభసాటి





మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలోని వెంకటగిరి గ్రామము మరియు గోరంట్ల గ్రామంలో రైతులతో కలిసి కోడుమూరు వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ చర్చించారు. వెంకటగిరి గ్రామంలో రైతులతో కలిసి ఉల్లి సాగును తగ్గించాలని సాగు చేసిన ఎడల బెడ్ల పద్ధతిలో సాగు చేసుకుంటే కాయ క్వాలిటీ బాగా ఉంటుంది కుళ్ళు రాకుండా ఉంటుంది అని తెలియజేశారు ఒకే పంట వేయకుండా మిశ్రమ పంటలు వేసుకున్న ఎడల రైతుకు నష్టం జరగదు అని రైతులకు సూచనలు అందించారు గోరంట్ల గ్రామంలో అమృత ట్రేడర్స్ దుకాణంలో పరిశీలించడం జరిగినది మార్చి నెలలతో ఫైనాన్షియల్ ఇయర్ ముగియడంతో కొత్త బిల్లు బుక్కులు స్టాక్ రిజిస్టర్లు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా వారికి ఈ సందర్భంగా తెలియజేశారు మండలంలోని రైతులకు లూజు పత్తి విత్తనాలు కొనవద్దని,రసీదుతో కంపెనీ విత్తనాన్నే కొనుగోలు చేయాలని అలాగే మండలంలోని ఎక్కడైనా గ్రామాల్లో లూజు పత్తి విత్తనాలు అమ్మిన యెడల వారి పైన కఠిన చర్యలు తీసుకోబడునని అలాగా అమ్ముతున్న వారి వివరాలను రైతు సేవా కేంద్రం కు గాని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం కానీ ఇవ్వవలసిందిగా మండలంలోని రైతులను ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో పద్మావతి కళాశాల విద్యార్థుల ప్రభంజనం





**- కోడుమూరు మండల టాప్ ఏ కనిజ్ ఫాతిమా ప్రథమ సంవత్సరం ఎంపీసీ 470/462**

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని స్థానిక పద్మావతి కళాశాల విద్యార్థుల ప్రథమ సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ యొక్క సత్తాను చాటారు పద్మావతి కాలేజీలోని ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగం నందు 470 మార్కులకు 462 మార్కులతో ఏ కనిజ్ ఫాతిమా కోడుమూరు మండలంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని ఆణిముత్యంగా నిలిచింది అదే విభాగం నందు మా విద్యార్థులు కే విష్ణు ప్రియ 470 మార్కుల గాను 446 బి భాను శ్రీ 470 మార్కులకు 443 మార్కులు శ్రావణి 470 మార్కులకు 439 మార్కులు టీ షమీనా 455కు 408 మార్కులు సాధించారు జూనియర్ బైపీసీ విభాగము నందు మా విద్యార్థిని టి షమీనా 455 మార్కులకు గాను 408 మార్కులు సీబీ హర్షిత 455 మార్కులకు గాను 390 మార్కులు సాధించారు సీనియర్ విభాగము నందు మా ఎంపీసీ విద్యార్థిని ఎస్ శ్రీజ 1000 మార్కులకు 950 మార్కులు సాధించరు సీనియర్ బైపీసీ నందు మా విద్యార్థిని సుమయ హర్షిల్ 1000 మార్కులకు 914 మార్కులు సాధించారు సీనియర్ సీఈసీ నందు కే గాయత్రి 1000 మార్కులకు గాను 794 మార్కులు సాధించారు విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి కృషిచేసిన కళాశాల సిబ్బందికి మరియు సహకరించిన తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ సుదీర్ అభినందనలు తెలియజేశారు

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.